జడ్పీ చైర్మన్ మాతృమూర్తి మృతికి నివాళి

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

ఎర్రుపాలెం/ మధిర , అక్టోబర్ 1: జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాతృమూర్తి కరుణమ్మ మృతిచెందారు. ఆమె భౌతికకాయాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. నివాళి అర్పించిన వారిలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు దేవరకొండ శిరీష, శీలం కవిత, చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, అప్పారావు, రామకోటేశ్వరరావు, బాలరాఘవరెడ్డి, కిశోర్‌బాబు, శ్రీనివాసరెడ్డి, మధిర మండల ప్రజాప్రతినిధులు రావూరి శ్రీనివాసరావు, పంబి సాంబశివరావు, బంధం శ్రీనివాసరావు, చేబ్రోలు మల్లికార్జునరావు, పెంట్యాల పుల్లయ్య, వాచా లక్ష్మారెడ్డి, కనుమూరి వెంకటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

యోగా పోటీల్లో హేమంత్‌సాయికి వెండి పతకం

చింతకాని, అక్టోబర్ 1: మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గంటా కృష్ణ కుమారుడు గంటా హేమంత్‌సాయి గోవాలో జరిగిన ఆలిండియా యోగా నేషనల్ చాంపియన్‌షిప్‌లో వెండి పతకం గెలుచుకున్నాడు. ఎనిమిదేళ్ల వయసులోనే యోగా పోటీల్లో జాతీయ పతకం సాధించడం గర్వకారణమని, మరిన్ని పోటీల్లో గెలుపొందాలని సర్పంచ్ గురజాల ఝాన్సీ, వైస్ ఎంపీపీ ఝాన్సీ, సొసైటీ డైరెక్టర్ తాతా ప్రసాద్, నాయకులు గురాజాల కృష్ణ, సైదేశ్వరరావు అభినందించారు.

రెండు బైకులు ఢీ: వ్యక్తికి తీవ్ర గాయాలు

బోనకల్లు, అక్టోబర్ 1: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన బోనకల్లులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బోధవాడ గ్రామానికి చెందిన పొట్టపొంగు ప్రభాకర్‌రావు, తన చెల్లెలు ఎన్.వరలక్ష్మితో కలిసి ద్విచక్ర వాహనంపై మిత్రుడి వద్దకు బోనకల్లు వస్తున్నారు. బోనకల్లు వద్ద వెనుక నుంచి మరొక ద్విచక్ర వాహనం ఆకస్మాత్తుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రభాకర్‌రావుకు తీవ్రగాయాలు, వరలక్ష్మికి స్వల్ప గాయాలు అయ్యాయి. వీరిని 108 వాహనంలో ఖమ్మం తరలించారు.

బీఆర్ఎస్ నాయకుడికి కొండబాల పరామర్శ

బోనకల్లు, అక్టోబర్ 1: మండలంలోని చిరునోముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు మాతృమూర్తి భారతి శనివారం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఆదివారం ఆ గ్రామానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శిని పరామర్శించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మంకెన రమేశ్, రామకృష్ణ, పిల్లెం వెంకటేశ్వర్లు, తమ్మారపు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

20 అడుగుల కొండచిలువ హతం

చింతకాని, అక్టోబర్ 1: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో శనివారం రాత్రి పోలం నుంచి 20 అడుగుల కొండచిలువ గ్రామంలోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గొర్రెల మంద దగ్గరకు వచ్చి కొండచిలువను గమనించిన గొర్రెల కాపరులు, గ్రామస్తులు చంపారు.

పౌరులు ఓటును సద్వినియోగం చేసుకోవాలి

మధిర టౌన్, అక్టోబర్ 1: ప్రతిపౌరుడు తన ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో జీ గణేశ్ తెలిపారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వయోవృద్ధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం వృద్ధులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్, వయోవృద్ధుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవరపు నాగేశ్వరరావు, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, రమావత్ బాబురావు, నాయకులు లక్ష్మీనర్సింహారావు, గురవయ్య, వీరభద్రరావు, పురుషోత్తం, పుల్లారావు, లక్ష్మీపతిరావు, వెంకటనారాయణ, పద్మావతి పాల్గొన్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి: కమర్తపు

మాట్లాడుతున్న కార్పొరేటర్ కమర్తపు మురళి

ఖమ్మం రూరల్, అక్టోబర్ 1: పద్మశాలీలు అన్ని రంగాల్లోనూ రాణించాలని పద్మశాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు, కేఎంసీ కార్పొరేటర్ కమర్తపు మురళి ఆకాంక్షించారు. మండలంలోని గోళ్లపాడులో ఆదివారం నిర్వహించిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కుల బాంధవులకు ఎలాంటి అవసరం వచ్చినా అండదండగా ఉండామని అన్నారు. అనంతరం సంఘం గ్రామ నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా ఇడప నర్సింహారావు, ఉపాధ్యక్షుడిగా రుద్ర వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చిదిరాల భిక్షం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రుద్ర ఉపేందర్, కోశాధికారిగా గుడ్ల వెంకటేశ్వర్లు, సలహదారుగా వడ్డాల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శిగా అమృతపు సైదులు, కార్యవర్గ సభ్యులుగా రుద్ర సత్యనారాయణ, రుద్ర దేవేందర్, మేన మహేశ్, అమృతపు సాయి ఎన్నికయ్యారు. సంఘం బాధ్యులు లగిశెట్టి సత్యం, ఇడప భిక్షం, చిలకమర్రి శ్రీనివాస్, బండారు శ్రీను, పులిపాటి సంపత్, చందా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

మధిర టౌన్‌లో..

ముదిగొండలో..

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

'స్వచ్ఛతా హీ సేవా' ర్యాలీలో అధికారులు, ప్రజాప్రతినిధులు

కూసుమంచి/ కూసుమంచి రూర/ తిరుమలాయపాలెం/ చింతకాని/ మధిర టౌన్/ ముదిగొండ, అక్టోబర్ 1: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతోపాటు ఇంటి పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాలేరు, మధిర నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లోనూ ఆదివారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత ప్రతిజ్ఞలు కూడా చేశారు.

కూసుమంచిలో..

తిరుమలాయపాలెంలో..

చింతకానిలో..

మధిర టౌన్‌లో..

ఆపదలో ఉన్న వారికి అండగా సీఎంఆర్ఎఫ్

కూసుమంచి, అక్టోబర్ 1: అనారోగ్య సమస్యలతో ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వివిధ రకాల కారణాలతో ఇబ్బందులు పడుతున్న వారు, ప్రమాదాలకు గురై చికిత్స పొందుతున్న వారు ఆర్థిక సాయం కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. ఆపదలో ఉన్న వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తిరుమలాయపాలెం మండలంలోని 44 మందికి రూ.15.99 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు కాగా.. కూసుమంచిలో తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రమాదాలకు గురైన వారు అత్యవసర సమయాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పటికీ ఆరోగ్య భద్రత కార్డు ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఆర్థిక సాయం అందుతుందని వివరించారు.

నేలకొండపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

నేలకొండపల్లి, అక్టోబర్ 1: నేలకొండపల్లి మండలంలోని బైరవునిపల్లి, చెరువుమాధారం, రాజారాంపేట, రాయగూడెం గ్రామాల్లో ఆదివారం రాత్రి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. చెరువుమాధారం గ్రామంలో 23 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరడంతో వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చెక్కుల పంపిణీలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

పశువులకు వ్యాక్సిన్ వేయించాలి

జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ వేణుమనోహర్‌రావు

శిబిరాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చింతకాని, అక్టోబర్ 1: ఉచిత పశువైద్య శిబిరాలను పశువుల, జీవాలకాపరులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ జేడీ వేణుమనోహర్‌రావు సూచించారు. పశువులకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. జిల్లా పశుసంవర్ధకశాఖ, మామునూరు పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో మండలంలో లచ్చగూడెంలో ఆదివారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. సందర్భంగా కళాశాల వైద్యులు గ్రామంలోని 325 పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గురజాల హనుమంతరావు, గురజాల ఝాన్సీ, పర్చగాని తిరుపతి కిశోర్, కోపూరి పూర్ణయ్య, రాంజీ, ఉప్పు శ్రీహరి, సురేశ్, సునిల్ ఆనంద్, పురుషోత్తం, శ్రీరమణి, రాజు, జగ్గులాల్, వంశీకృష్ణ, అశోక్, సంపత్, సైదేశ్వరరావు పాల్గొన్నారు.

సత్యసాయి మందిరంలో ఏకాదశ రుద్రాభిషేకం

నేలకొండపల్లి, అక్టోబర్ 1: నేలకొండపల్లిలోని సత్యసాయిబాబా మందిరంలో ఆదివారం 72వ మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయి బాబా స్వామి వారి శతజయంతి ఉత్సవంలో భాగంగా బాబా మందిరంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన ఈ రుద్రాభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్ని కీర్తనలు ఆలపించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★ఖమ్మం, చిల్లకల్లు వంటి పట్టణాలకు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వత్సవాయి మండల కేంద్రంలో గల మా వెంచర్‌లో 100 గజాల ఇండ్ల స్థలం కేవలం : 4,50,000/- మాత్రమే, సంప్ర : 9030644798 KMM

★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.

NT-310375

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-310380-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.